పెట్టగానే తలుపులు మూసుకున్నాయి. పది నిముషాలు తరువాత గది ఖాళీ చేసిన పెద్ద మనిషికి తన సూట్ కేస్ ఆ గదిలో మరిచిపోయానన్న విషయం గుర్తుకు రావడంతో, గబగబా వెళ్ళాడది తీసుకోడానికి. నీ... నల్లనీ కురులు నావి కదూ డియర్. అంటున్నాడతను.అవును అన్నట్లుగా ఊ... అంది. కలువల్లాంటి నీ కనురెప్పలు నావే కదూ '... గులాబి లాంటి నీ పెదవులు నావి కదూ... ఊ. వంపు సొంపులు తిరుగుతున్న నడుం కూడా నాదే కదూ. అడుగుతూ వున్నాడతను. ఆమె ఊ... కొడుతూనే ఉంది. విని, విని, విసుగెత్తిన మన పెద్ద మనిషి కోపంతో— బాబు... అవి అన్నీ నీకే గానీ అక్కడ ఉన్న ఆ సూట్ కేస్ నాది అన్నాడు.

— ఎమ్.శ్రీనివాస్

## మిడిల్ క్లాసు

'హల్లో! నవీన్! హౌ ఆర్ యు?' రోడ్డుపై పరధ్యానంగా నడుస్తున్న నేను తలెత్తి చూశాను. ఎదురుగా... నిషా. నా కాలేజీ మెట్ అండ్ క్లాస్‌మేట్ ఆమె. అప్పటికీ, యిప్పటికీ నో ఛేంజ్. అదే చలాకీ తనం. చూపరులవాకట్టుకునే అందం. ఆకర్షణ, నేను పలకరింపుగా నవ్వాను. 'యార్! ఏంటలా చూస్తావ్? పద అలా హోటల్ వెళ్ళి 'కాఫీ' తీసుకుందాం. చానాళ్ళకు కలిసాం' అన్న ఆమెను అనుసరించాను నేను.

హోటల్లో మేమిద్దరం ఓ మూల టేబిల్ దగ్గర కూర్చున్నాం. నిషా తనగూర్చి గలగలా మాట్లాడేస్తోంది. తను డాక్టరయ్యాక, ఫారిన్‌లో సెటిల్ అవుదామనుకుంటుందట. మాట్లాడుతున్న ఆమెకేసి చూస్తూ కూర్చున్నాను నిశ్శబ్దంగా. ఆనాటి కుర్రతనం యింకా పోలేదామెలో బహుశా! పెళ్ళి కానట్లుంది. నాకప్పుడే పెళ్ళైంది. యిద్దరు పిల్లలు, కూడా. బ్రతుకు రొటీన్ అయ్యిందప్పుడే. కాఫీ ముగించాక నిషానే బిల్ పే చేసింది. ఇద్దరం లేచాం. వీడ్కోలు తీస్కుని ఎవరి దారిన వారు విడిపోయాం.

ఆఫీసు నుంచి యింటికి రాగానే, "ఎవత్తదీ! హోటల్లో అంత యిక, యికలు, పక పకలు ఏమిటి దాంతో?... అని వాకిట్లోనే నిలవేసి కడిగేస్తున్న భార్యను చూసి నిట్టూర్చాను నేను, మధ్య తరగతి మగాడి మనగడని తలచుకుంటూ!

— వేల్పుల ఆగ్నేషా

# పశ్చాత్తాపం

ఆ పేరు—

పార్వతి... తలచుకుంటనే తనువంతా పులకరించి పరవశమౌతోంది.

ఒంపు సొంపుల వయ్యారంతో రతీదేవిలా కళ్ళముందు నాట్యం చేసే స్వప్నసుందరి.

పరమేశం ఆ ఇంట్లో దిగిన మరుక్షణం నుంచే తన ప్రక్క పోర్షన్‌లో అద్దెకుంటున్న పార్వతిని ఓరకంట నిరంతరం గమనిస్తున్నాడు.

దబ్బపండులా మిసమిసలాడే ఒళ్ళు ఆ ఒంపుసొంపులు. ఎత్తుపల్లాలు చూస్తూ గుటకలు వేస్తూ తనవైపుకి తిప్పుకున్నాడు.

పార్వతి కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ తన యవ్వన సంపద అతనికి చూపించి ఊరిస్తోంది.

ఆమె ఆ భర్త సరదాలు తెలియని మూర్ఖుడు. అతనికెప్పుడూ డబ్బు యావే.

కోడి కూయక ముందే ఇంట్లోంచి పోయి ఎప్పుడో అర్ధరాత్రి దొంగలా కొంపకి చేరి అలసి గుర్రుపెట్టి శవంలా ఒంటిమీద స్పృహలేకుండా నిద్రపోతాడు.

అందుకే 'పరమేశానికి గ్రీన్ సిగ్నల్స్ ఇస్తోంది పార్వతి.

ఈ విషయం పరమేశం తన ఆఫీసులో స్నేహితుడు సుబ్బారావ్‌కి చెప్తే "తప్పురా పరమేశం మన సుఖం కోసం ఎదుట వ్యక్తుల్ని బాధపెట్టకూడదు. ఆమె భర్త స్థానంలో మనముంటే ఎలా ఉంటుందో ఒకసారి ఆలోచించు" అని అనేకసార్లు చెప్పాడు.

ఏది ఏమైనా ఈ అవకాశాన్ని వినియోగించుకోకపోతే తను మగాడే కాదనిపించింది. ఆ రోజు ఉదయం ఆమె "చూడండి... ఎందుకు పిచ్చి చూపులతో తింటారు. కావాల్సింది కోరుకున్న వస్తువు అందుబాటులో ఉన్నప్పుడు అందుకుని అనుభవించాలి. అంతేగాని పిచ్చివాడిలా గుటకలు మింగితే ప్రయోజనం ఏమిటి. సరిగ్గా మూడు గంటలకి వస్తాను. మీ ప్రతాపం చూపించండి అంటూ అడ్వాన్సుగా గాఢంగా రెండు ముద్దులు ముచ్చటగా ఇచ్చి బ్యాటరీ చార్జింగ్ చేసి పారిపోయింది.

మూడు గంటలు ప్రశాంతమైన సమయం. ఎండబాధ పడలేక ఇంట్లో అందరూ తలుపులు బిగించుకొని విశ్రాంతి తీసుకునే సమయం.

అంతలో పెనుగాలిలా వెంకట్రావు వచ్చి రేయ్ పరమేశం పద తొందరగా— మన సుబ్బారావ్ ఆత్మహత్య చేసుకున్నాడు అన్నాడు వగరుస్తూ.

"మైగడ్— ఎందుకురా— నిన్న కూడా బాగానే ఉన్నాడుగా" అన్నాడు పరమేశం కంగారుగా.

"నీకు తెలియదులే— వాడి భార్య ఎదురింటి వాడ్ని తగులుకుంది— ఎన్నిసార్లు మందలించినా ప్రయోజనం లేకపోయింది. నలుగురూ చాటుగా అనే మాటలు వినలేక అవమానం భరించలేక పాపం విషం త్రాగేసాడు" అంటూ స్కూటర్ స్టార్ట్ చేసాడు.

పరమేశం వెనకాల ఎక్కి "బయట నిల్చున్న పార్వతిని చూసి లోపలకి వెళ్ళు తల్లీ— నీ మొగుడు చావు కోరి తెచ్చుకోకు అనుకున్నాడు మనసులో జాలిగా.

—వాసు

